## అగ్ని బాధితులకు కర్రోతు వితరణ

**విశాలాంధ్ర - పూసపాటిరేగ :** మండలం పతివాడ పంచా యతీలో ఇటీ వలే జరిగిన అగ్ని ప్రమా దంలో 6 ఇల్లు కాలిపోవడం జరిగింది. వారిలో పెళ్లి కోసం సమకూర్చుకున్న నగదు కాలిపోవడంతో ఆ కుటుంబానికి 20 వేలు ఆర్థిక సహాయం,వంట సామాగ్రి, 6 బియ్యం ప్యాకెట్లు మరియు దుస్తులు మిగిలిన 5 కుటుంబాలకు ఒక్కొకరికి 3 వేలు రూపాయలు నగదు, దుస్తులు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు స్వంత నిధులతో సహకారం అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, గ్రామ సర్పంచ్ పైడిరాము, స్థానిక ఎంపీటీసీ రామునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాసరావు, మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, క్లస్టర్ ఇన్చార్జిలు సామంతుల సొంబాబు, దంగా భూలోక తదితర పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అన్ని విధాలా సహకరిస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్ :** జిల్లాలో మామిడి పండించే రైతులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని , వారు ఎదగడానికి ఏ విధమైన సహకారం కావాలో తెలియజేయాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో మామిడి పంట అధికంగా పండిస్తున్నప్పటికీ ధరలు ఆశాజనకంగా ఉండడం లేదని, రైతులు నాణ్యమైన ఉత్పత్తుల కోసం మెళకువలు నేర్చుకోవాలని తెలిపారు. శనివారం స్థానిక హోటల్ లో మామిడి పండించే రైతులు, పండ్ల అమ్మకం దారులు, కొనుగోలు దారులతో ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో సమన్వయం సమావేశం జరిగింది. ఈ సమావేశం లో మామిడి లోని రకాలు, వాటి ఉత్పత్తి విధానం, మార్కెటింగ్, ప్యాకింగ్, రవాణా, రవాణా చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాల పై రైతు లకు, అమ్మకం దారులకు పవర్ పాయింట్ పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ జిల్లాలో అత్యధికంగా పండించే మామిడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దిగుబడి తగ్గుతోందని, పూత సమయం నుండే నష్టం జరుగు తోందని, రైతులు పంటను పరిరక్షించు కోడానికి కావలసిన సాంకేతికతను కూడా తెలుసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పద్ధతులను కూడా తెలుసుకోవాలని తెలిపారు. రైతులకు ప్రోత్సహించడానికి క్లస్టర్ ఫార్మ్ ఏర్పాటు చేసి కామన్ ఫెసిలిటీ సెంటర్ యూనిట్ ను స్థాపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల ఆదాయన్ని పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎగుమతులకు నాణ్యతే ముఖ్యం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా 35 శాతం వరకు ప్రాథమిక రంగం పైనే ఆధారపడి ఉందని, అందువల్లనే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వ్యవసాయం లో 15 శాతం వృద్ధి చెందాలని లక్ష్యంగా నిర్ణయించారని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, అందుకోసం రైతుల్లో మార్పు రావాలని, విత్తనం నుండి పంట వరకు నాణ్యత ఉండేలా చూడాలని తెలిపారు. మన పంటలు ఎగుమతి కావాలంటే నాణ్యతే ముఖ్యమని అందుకు తగ్గట్టుగా రైతులు సిద్ధం కావాలని అన్నారు. ముఖ్యంగా రసాయనాల వినియోగం తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రోన్స్ ద్వారా పురుగు మందులు వినియోగించడం తో మామిడి లో రసాయనాల వినియోగం తగ్గించవచ్చని అన్నారు. అందువలన ప్రభుత్వం డ్రోన్స్ ను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. టెక్నాలజీ, నాణ్యతల పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మామిడి లో అంతర పంటలను వేయాలని, తద్వారా పంటల విలువ పెరుగుతుందని, రైతుకు ఆదాయం పెరుగుతుందని అన్నారు. మహారాష్ట్ర లో పండే అల్ఫాన్సాకు మామిడిలో రారాజు గా పేరు ఉందని, మన బంగినపల్లి, సువర్ణ రేఖ రకాలు దీనికి పోటీగా తయారు కావాలని తెలిపారు. వ్యవసాయం లో ఉత్తమ అభ్యాసాలను పాటించాలని, ఏ.పి. అనగానే నాణ్యత గుర్తుకు రావాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ , ఎం.ఎల్.సి డా.సురేష్ బాబు, నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, ఉద్యాన శాఖ డిడి జమదగ్ని, ఎల్.డి.ఎం మూర్తి, నాబార్డ్ డిడిఎం నాగార్జున, మార్కెటింగ్ శాఖ ఏ.డి రవి కిరణ్ , ఉద్యాన శాఖ అధికారులు, రైతులు, మామిడి కొనుగోలు దార్లు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధే కూటమి ప్రధాన లక్ష్యం : కిమిడి నాగార్జున

**విశాలాంధ్ర - చీపురుపల్లి :** ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రధాన లక్ష్యం అని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమలను తీసుకువచ్చి ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రమిస్తున్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఎన్నో పరిశ్రమలు వైకాపా ప్రభుత్వం చేసిన దుర్మార్గాలు, దౌర్జాన్యాల వల్లే రాష్ట్రం నుంచి, ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, లూలు, ఐటి సంస్థలు, ఇతర పరిశ్రమలు వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ల కృషి ఫలితంగానే రాష్ట్రానికి తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని చెప్పారు. 9 నెలల్లోనే రూ.7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. ఇప్పటికే 48,789 మంది యువతకు ఉద్యో గాలు లభించాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ అడుగులు వేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం భోగస్ సమ్మిట్లతో కాలయాపన చేసిందన్నారు. తమ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఒక్క రోజు ముంబై పర్యటనతో ప్రపంచ దిగ్గజ సంస్థ రిలయన్స్ కంపెనీ రూ.65 వేల కోట్లతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతుందన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1,35,964 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని చెప్పారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతుందని అన్నారు. కంపెనీ వారికి అతి తక్కువ ధరకే భూములు కేటాయింపు చేశారని వైకాపా నాయకులు గగ్గోలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దేశంలో హైదరాబాదు, బెంగళూరు చెన్నై లాంటి నగరాలతో పోటీ పడాలంటే పారిశ్రామిక వేత్తలుకు కంపెనీ ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు, రాయితీలు కల్పించాలన్నారు. %ఉజా% కంపెనీ ఏర్పాటు వలన 12000 మంది ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు హోటళ్లు, రిసార్టులను టాటా సంస్థ పెట్టబో తుందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.40 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబో తున్నట్లు ప్రకటించిందన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం స్వర్ణాంధ్ర విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందని గుర్తు చేశారు. వైకాపా పాలనలో విధ్వంసాలు తప్ప చెప్పు కోవడానికి ఏం ఉన్నాయని నాగార్జున ప్రశ్నించారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం

**విశాలాంధ్ర - మెరకముడిదాం :** మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరము, ఇంటి పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పనిచేసే చోట పరిశుభ్రత పాటించాలని తద్వారా స్వచ్ఛ ఆంధ్రా సాధించవచ్చని మండల అభివృద్ధి అధికారి జి భాస్కర రావు అన్నారు. మూడో శనివారం లో భాగంగా మండలంలో బుదరాయవలస గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండల రెవిన్యూ తహసిల్దార్ అజూ రఫీ జాన్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సారికి తమ్మి నాయుడు, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సరిదిరామనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి వెంకటి, యువ నాయకులు బాలి మహేష్, మాజీ జెడ్పిటిసి పెందుర్తి సింహాచలం, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష

**విశాలాంధ్ర - వేపాడ :** మండలంలోని బక్కు నాయుడు పేటలో గల ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంనకు గాను ఈ నెల 21న 6వ తరగతికి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు తెలిపారు. సోమవారం నిర్వహించబోయే 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డులు పట్టుకొని ఉదయం 9గంటలకు పాఠశాలకు హాజరు కావాలన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్లు apms.pacfss.in వెబ్సైట్ లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా చింతల ఈశ్వరరావు ప్రమాణ స్వీకారం

**విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ :** ఎస్.కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా విజయనగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చింతల ఈశ్వరరావు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది వీరితో జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎం విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం చేయించారు చింతల ఈశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని బలోపేతం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జ్ గేదెల తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకి శుభాకాంక్షలు

**విశాలాంధ్ర - శృంగవరపుకోట :** ప్రపంచ ఆర్థిక వేదిక ద్వారా యువ ప్రపంచ నాయకుడిగా గుర్తింపు పొందిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దేశానికే గర్వకారణంగా మారారని ఎస్ కోట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు అన్నారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## మైకా సంచులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

**విశాలాంధ్ర - వేపాడ :** ప్లాస్టిక్ మైకా సంచులు వలన పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని కావున మైకా సంచులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని బొద్దాం, పాటూరు గ్రామాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడువ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారిలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బొద్దాం హైస్కూల్ నుండి నాలుగు రోడ్లు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి కిరాణా షాపుల వద్దకు వెళ్లి వ్యర్థాలపై (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు)అవగాహన కల్పించారు. అలాగే పాటూరు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి వ్యర్థాలపై అవగాహన కల్పించి తడి చెత్త పొడి చెత్త గ్రీన్ అంబాసిడర్ తెచ్చే రిక్షా బండికి వేరువేరుగా ఇవ్వాలని సూచించారు.అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వ్యర్థాల వలన (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు కలిగే నష్టాలు,వ్యాధులు గురించి వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి, బహిరంగ మల విసర్జన లేకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటే మన గ్రామాలు ఎంతో సుందరంగా ఆహ్లాదకరంగా ఉంటాయన్నారు. అలాగే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బొద్దాం, పాటూరు, సర్పంచులు,ఎర్ర రామ సత్యవతి, కొట్యాడ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ పిల్ల లక్ష్మి, ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, తాహసిల్దార్ జె.రాములమ్మ, ఇఒపిఆర్డి రవికుమార్, వ్యవసాయ శాఖ ఏఓ యశ్వంత్ కుమార్, పంచాయతీరాజ్ ఏఇ ఆలీ, హౌసింగ్ ఏఇ గంగాధర్, పశు వైద్యాధికారి అనిల్ కుమార్, వెలుగు ఏపీఎం సూర్య నారాయణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ ఈ ఆదిలక్ష్మి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ జి.రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్స్, విద్యార్థులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర - విజయనగరం :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో అధికారులు, ఉద్యోగులు మూడో శనివారం సందర్భంగా తమ కార్యాలయాల్లో స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెలను ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు అంశంతో చేపడుతున్నందున అన్ని కార్యాలయాల్లో పనిచేయకుండా వృథాగా వున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను సేకరించి ఇ-వ్యర్థాలను సేకరిస్తున్న నగరపాలక సంస్థకు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కార్యాలయాల్లో పనిచేయకుండా వున్న కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఒకచోటకు చేర్చి అందజేసేందుకు చర్యలు చేపట్టారు.లికలెక్టర్ కార్యాలయంలో ఇ-వ్యర్థాల తొలగింపు ప్రక్రియను జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పలు శాఖల అధికారులు, ఉద్యోగులు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో డి.ఆర్.ఓ. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామంటూ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, ఏ.ఓ. దేవ్ ప్రసాద్, పలు విభాగాల పర్యవేక్షకులు, రెవిన్యూ, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

**సమాచార శాఖలో ఇ-వ్యర్థాల తొలగింపు**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్ నేతృత్వంలో సిబ్బంది అంతా ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ ఆవరణను శుభ్రపరచి ఇ-వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర నోడల్ అధికారి ఎం.మల్లేశ్వరరావు, డివిజనల్ పి.ఆర్.ఓ. జానకమ్మ, ఏ.వి.ఎస్. డి.సత్యనారాయణ, ఏ.ఇ. శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విశాలాంధ్ర - గంట్యాడ :** గంట్యాడ మండలం వసాది బురదపాడు రేగుపల్లి కొర్లం గ్రామాలలో మొత్తం 12 సీసీ రోడ్లను రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల మరియు ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో సమావేశాలు జరిగాయి గ్రామస్తులు తమ సమస్యలను మంత్రికి విన్నవించుకున్నారు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామస్తులతో మంత్రి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో గల గ్రామాలలో ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క దర్శినికతకు నిదర్శనమని అన్నారు అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి దీవించాలని కోరారు గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పడకేసిందని మరియు అభివృద్ధిని పట్టాలపైకి తీసుకువచ్చి నడిపిస్తున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండలం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్ మాజీ మండల ఉపాధ్యక్షులు రంది రామ నాయుడు తాటిపూడి ఆయుకట్టుదారుల సంఘం అధ్యక్షులు కళ్లెంపూడి జగన్నాథం టిడిపి సీనియర్ నాయకులు రంది చిన్న రామ నాయుడు నరవ మాజీ ఎంపీటీసీ పైడ్రాజు ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి తహసీల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 98 సంవత్సరాల వృద్ధురాలికి విజయవంతంగా శస్త్ర చికిత్స

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** జిల్లాకు చెందిన 98 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధురాలికి విజయనగరం పట్టణంలోని సాయి ఆర్థో ఆసుపత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సకు సంబంధించి శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ విజయనగరం జిల్లా తెర్లాం మండలం, ఆమిటి గ్రామానికి చెందిన 98 సంవత్సరాల వృద్ధురాలు చిన్నమ్మలు గతవారం ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆసుపత్రిలో చేరిందని తెలిపారు. ఈమెకు షుగరు, బిపి నార్మల్ గా ఉండడంతో పాటు గుండె పనితీరు కూడా సాధారణంగా ఉండడంతో శస్త్ర చికిత్స మూడు రోజుల క్రితం నిర్వహించామని తెలిపారు. ఆమె ప్రస్తుతం కోలుకుందని, మరో వారం రోజుల్లో సాధారణంగా నడుచుకొని వెళ్ళగలుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఈ శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా 80 ఏళ్లు దాటిన వయో శ్రేష్టులకు ప్రమాదాలు జరిగితే, వారికి బాగుపడదనే అపనమ్మకంతో వారిని ఆసుపత్రిలో చేర్చకుండా అశ్రద్ధ చేయటంతో వారు మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకమీదట వయో శ్రేష్టులకు ఏ వయసులో వారైనా వారి షుగరు, బిపి సాధారణ స్థాయిలో ఉన్నట్లయితే విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించవచ్చునని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ లహరి పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మండల శ్రీనివాసరావు మృతి

**విశాలాంధ్ర - మెంటాడ :** మెంటాడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల శ్రీనివాస రావు మృతిని పట్ల మెంటాడ గ్రామస్తులతో పాటు పలువురు మీడియా మిత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మండల శ్రీనివాసరావు ఆంధ్రభూమి దినపత్రిక పలు దిన పత్రిక పత్రికల్లో పని చేశారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్యతో పాటు కుమార్తె, ఉన్నారు. శ్రీనివాసరావు మహారాజా ప్రభుత్వఆసుపత్రిలో చేరి వైద్యంపొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. శ్రీనివాసరావు మృతి చెందిన సంఘటనను పలువురు మీడియా మిత్రులు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాసరావు మృతి చెందడంతో ఆయన స్వగ్రామమైన మెంటాడలో విషాదశాయులు అలుముకున్నాయి. షుగర్ నియంత్రణకు కొసం వైద్యులు చూసిన మేరకు విజయనగరం ఎమ్.ఆర్.ప్రభుత్వ ఆస్పత్రిలో సుమారు నెలరోజులపాటు చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, పత్రికా సోదరులకు తీరని లోటని పలువురు గ్రామస్తులతోపాటు మీడియా మిత్రులు ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం

**విశాలాంధ్ర - విజయనగరం పోర్ట్ :** స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరిపి విద్యాసాగర్, ఎస్.కోట పార్టీ సమన్వయకర్త డాక్టర్ గెదెల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలమశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో జిల్లాలో గల వివిధ మండలాలకు సంబంధించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగింది. ఎస్.కోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చింతల ఈస్వరరావు జామి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బోనీ అప్పరావు , ఎల్. కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గురు మోహన్ రావులను నియమిస్తూ వారికి నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి విజయ దుందుభి ఎగురువేయాలని మీకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని వారిని కోరారు. వీరి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్.లింగాలవలసలో పోషణ పక్వాడ కార్యక్రమం

**విశాలాంధ్ర - గజపతినగరం :** మండలంలోని ఎస్ లింగాలవలస గ్రామంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం పక్షోత్సవం లో భాగంగా ఐసిడిఎస్ పిఓ జి నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రమాకుమారి పర్యవేక్షణలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు మొదటి వెయ్యి రోజుల గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాలు వరకు సంరక్షణ పై శ్రద్ధ వహించుట గూర్చి వివరించడం జరిగింది అదేవిధంగా లబ్దిదారులు స్వయంగా తమంతట తామే పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానం గూర్చి తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు సుభాషిని, పైడ్రాజు, సుజాత, చంద్ర, ఊర్మిళ, జయలక్ష్మి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**విశాలాంధ్ర - వేపాడ :** గ్రామంలో ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్న నాడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని సింగరా యి సర్పంచ్ నిరుజోగి వెంకటరావు అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలోని పరిసరాలలోని చెత్తాచెదారాలను తొలగించారు. అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్త బండిలో వేయాలని సూచించారు.ముందుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ర్యాలీ తిరిగారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి సచివాల సిబ్బంది ఆశ వర్కర్ల అంగన్వాడీ టీచర్లు మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి హాని చేస్తున్న మోనోక్రోట్ మొక్కలను తొలగించాలి: ఎమ్మెల్యే బేబీ నాయన

**విశాలాంధ్ర - బొబ్బిలి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పట్టణంలో ఉన్న రాణీ మల్లమ్మదేవి పార్కులో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొని పార్కులో ఉన్న చెత్తను స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం విలేకరులత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆదేశాల మేరకు పర్యావరణానికి హాని చేస్తున్న మోనోక్రాట్ మొక్కలను తక్షణమే తొలగించి పర్యావరణానికి మేలు చేసే నీడనిచ్చే మొక్కలను నాటాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ను ఆదేశించారు. నియోజవర్గ పరిధిలో గల సంబంధిత శాఖ అధికారులు ప్రజలు మోనోక్రాట్ మొక్కలను తొలగించాలని మంచి మొక్కలను ఫ్రీగా సొంత నిధులతో పంపిణీ చేస్తానని ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో రాణి మల్లమ్మ దేవి పార్కు అంతా పరిశీలించి, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వార్డుకి సంబంధించిన నాయకులను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. వాకింగ్ ట్రాక్ పనులపై మున్సిపల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెప్మా సభ్యులు తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బేబీ నాయన ను కలిసి సమస్యను తెలియజేశారు. మీ విధులు మీరు సక్రమగా నిర్వర్తించండి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానుని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ .రామలక్ష్మి ఎమ్మెల్యే బేబీనాయన టీడీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి స్వచ్ఛ సమాజం సాధించాలని సమాజం లో ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అందులో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గురుకుల పాఠశాల కు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.గురుకుల పాఠశాల ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు మరియు 8వ వార్డు కౌన్సిలర్ రాంబర్కి శరత్ , పట్టణ టీడీపీ ఫ్లోర్ లీడర్ మరియు 6వ వార్డు కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు , వైస్-చైర్మన్ చెలికాని మురళీ , పట్టణం టీడీపీ మహిళా అధ్యక్షురాలు కింతలి శ్రీదేవి , 5వ వార్డు కౌన్సిలర్ వెలగాడ హైమావతి , కౌన్సిల్ సభ్యులు బొత్స సురేష్, మున్సిపల్ ఏఈ ఈశ్వర గుప్త, ఆర్ ఐ సురేష్ బాబు, నాగరాజు, త్రినాథ్, పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బోని అప్పారావు

**విశాలాంధ్ర - జామి :** జాతీయ కాంగ్రెస్ పార్టీ పలు మండలాలలో మండల పార్టీ అధ్యక్షులను నియమించి ఆమేరకు నియామక పత్రాలను శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేసారు. అందులో భాగంగా జామి మండల పార్టీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బోని అప్పారావును నియమించడం జరిగింది. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా బోని అప్పారావు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నియామక కార్యక్రమంలో సీనియర్ నేత డా. గేదెల తిరుపతి పాల్గొన్నారు.

## ఫిలోసఫీ ఆధ్వర్యంలో ఈస్టర్ డే ర్యాలీ

**విశాలాంధ్ర - రాజాం :** ఈస్టర్ డే సందర్భముగా స్థానిక బొబ్బిలి రోడ్డు హెచ్.పీ గ్యాస్ ఆఫీసు నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు, పోలీస్ స్టేషన్ రోడ్డు మీదగా చీపురుపల్లి జంక్షన్ వరకు రాజాం మండల పాస్టర్స్ ఫిలోసఫీ కమిటి ఆద్వర్యములో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ లో పాస్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి నిమిత్తము సిలువులో మరణించి, సమాధి చేయబడి మూడవ దినము లేచిన జయశాలి. ప్రతీ మనిషి ప్రవర్తన లో మంచిగా ఉండాలని కోరు కుంటాడు కాని అలా వుండలేని బలహీనత ఉంటుంది. చెడును జయించలేక ఓడిపోతుంటారు. అందుకే యేసుక్రీస్తు బోధనలు అవసరమని పాస్టర్ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఫైలోషఫీ కమిటీ సభ్యులు,జాన్ వసంత కుమార్, ఆంద్రోస్, పౌలు, సత్యం, డేవిడ్ రాజు, రత్నంరాజు, గోపీ, సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
ఆదివారం 20, ఏప్రిల్ 2025

## స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర - గజపతినగరం :** స్వర్ణాంధ్రు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి కార్యక్రమాన్ని గజపతినగరంలో శనివారం చేపట్టారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఎంపీడీవో కళ్యాణి ఆధ్వర్యంలో స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రతి ఒక్కరు తమ పరిస రాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ విభాగాలకు చెందిన మండల స్థాయి అధికారులు మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఏడాది ఒక్కపైసా కూడా విడుదల చేయని కూటమి ప్రభుత్వం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిన్నాశ్రీను

**విశాలాంధ్ర - విజయనగరం :** గ్రామాలు, మండలాలు, జిల్లా పరిషత్ వంటి అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ప్రతీ ఏటా వాటికి రావాల్సిన నిధులను సకాలంలో చెల్లించాలని, అలా చెల్లించకపోతే అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడతాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, జిల్లా వైసీపీ కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) అన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్‌కు కూటమి ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్కపైసాకూడా నిధులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. గ్రామాలలో జరిగే రిజిస్ట్రేషన్‌లు,మైనింగ్‌లు వంటి వాటిపై వచ్చే పన్నులకు ఆయా పంచాయతీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం పంపించవలసి వుందన్నారు. ఇప్పటి వరకు జెడ్‌పికి సంభందించి రూ.8.30కోట్లు నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. భర్త చనిపోతే ఆపించన్‌ను భార్యకు ఇచ్చారుతప్ప ఈపది నెలల కాలంలో ఒక్క పించన్‌ను అదనంగా ఇవ్వలేకపోయారన్నారు. వైసీపీ హాయాంలో ప్రతీ ఆరునెలలకు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా పించన్లును మంజూరు చేసామన్నారు. మత్స్యకార భరోసా కింద జిల్లాలో 3798మంది మత్స్యకారులకు గతేడాది, ఈఏడాది నిధులను మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఈవిషయాన్ని పక్కదారి పట్టించేవిదంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. 50 ఏళ్ళకే పంచిన్ పంపిణీ హామీ గాలిలో కలిసిపోయిందన్నారు. ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశంలోనే విజయనగరం జిల్లా ఉపాధి హామీ పథకంను అదికంగా వినియోగించుకునే జిల్లా అని గుర్తు చేసారు. ఇక బిసి రుణాలు అన్నీ కేవలం కూటమి నేతల చుట్టూ తిరిగే వారికి, వారి అనుచరులకు మాత్రమే అందే పరిస్థితి ఉందన్నారు. అదికారుల ప్రమేయం లేకుండా సెలక్షన్ జరిగిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ధరఖాస్తు చేసుకునేవారికి అర్హత ఉంటే వారికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను, రుణాలను అందించిన ఘనత వైసీపీదే అన్నారు. అత్యధికంగా లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకుంటే కేవలం మండలానికి దాదాపు 100 మందికి రుణాలను అందజేస్తున్నారని అన్నారు.

**భోగాపురం ఎయిర్‌పోర్టుకు మీరు చేసిందేమిటి..!**

భోగాపురం ఎయిర్‌పోర్టుకు తాము అధికారంలో ఉన్న సమయంలో అన్ని అనుమతులు తెచ్చామని, ఆ అనుమతులతోనే నేడు పనులు ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయని చిన్న శ్రీను గుర్తు చేసారు. గతంలో భూసేకరణ, రైతులతో వివాదాలు, మౌళిక సదుపాయాలు వంటి అంశాలపై తమ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తగిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఎకరా భూమి కూడా ఇతర అవసరాలకు సేకరించలేకపోయిందని, అలాగే భూములకు ఫెన్సింగ్ వేయడంపై రైతులు ఆందోళన చేస్తే వారితో మాట్లాడేవారే లేరని ఎద్దేవా చేసారు. ఏసమస్య పైనా అయినా చర్చించేందుకు ఎమ్మెల్యేలు సమావేశాలకు రారని గుర్తు చేసారు. కేంద్రమంత్రి రామ్మోహననాయుడు అనేకపర్యాయాలు భోగాపురం ఎయిర్ పోర్టును పరిశీలన చేయడం సంతోషకరమని, కానీ కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

### హర్షం వ్యక్తం చేస్తున్న శ్రీకృష్ణ యువజన సంఘం సభ్యులు

**విశాలాంధ్ర - వేపాడ :** మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చామలాదేవి అగ్రహారం గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు నిర్మించ తలపెట్టిన శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ ఉపసర్పంచ్ కోటాన అర్జున రావు రూ.1లక్ష రూపాయలు విరాళంగా అందజేసి యాదవ్ కులస్తుల పట్ల తనకు ఉన్న అభిమానంతో పాటు దైవభక్తిని చాటుకున్నారు.ఈ శ్రీకృష్ణ ఆలయం గత నాలుగేళ్లుగా నిర్మాణం చేపట్టినప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామానికి చెందిన కోటాన అర్జున రావు ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నారు.ఈ మేరకు శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విచారణకు హాజరైన శ్రీ రెడ్డి...41 నోటీసు అందించిన సి.ఐ.రామకృష్ణ

**విశాలాంధ్ర - పూసపాటిరేగ :** మండలంలో పోలీస్ స్టేషన్‌కి శనివారం ఉదయం సినిమా నటి శ్రీ రెడ్డి విచారణకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ వద్ద హాజరైంది. గత సంవత్సరం నవంబర్ 13న ఆమె పై నెల్లిమర్ల మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు అయింది. దీనితో సిఐ ఆమెను విచారించి 41 నోటీసు ఇచ్చి అవసర మైనప్పుడు విచారణకు రావాలని ఆదేశించారు. ఆమె గతంలో చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్‌పై అసభ్యకర పోస్టులు సోషల్ మీడియాలో పెట్టినందుకు గాను కేసు నమోదు అయింది.

## నిరభ్యంతర భూముల్లో కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి

### సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

**విశాలాంధ్ర - కొత్తవలస :** కొత్తవలస మండలంలోని 25గ్రామ పంచాయితీల పరిధిలో నిరభ్యంతర ప్రభుత్వ పోరంబోకు భూముల్లో నిర్మించుకున్న కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు గానూ ప్రభుత్వం జీఓ ఎంఎస్ 30ను రూపొందించిందని, అర్హతకలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్పష్టం చేసారు. కొత్తవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడారు. 2018లో ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్ళ పట్టాలకు గానూ లబ్దిదారులకు స్థలం చూపలేదని, వారికి వెంటనే ఇళ్ళ స్థలాలను ఇవ్వాలని ఎమ్మెల్సీ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు గానూ కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంటరావు స్పందిస్తూ హౌసింగ్ ఫర్ ఆల్ స్కీంలో భాగంగా అర్హులందరికీ త్వరలో ప్రభుత్వం ఇళ్ళ స్థలాలను మంజూరుచేయనుందని.. పట్టణంలో 2సెంట్లు, గ్రామంలో 3సెంట్లు స్థలాలను మంజూరుచేస్తామని, అందులో అర్హులందరికీ ఇస్తామని తెలియజేసారు. అనంతరం విద్యా, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, విద్యుత్, ఐసిడిఎస్, గృహనిర్మాణ, ఉపాధి, వెలుగు, ఇంజనీరింగ్, పంచాతీ రాజ్ తదితర శాఖలకు సంభందించి అధికారులు తమ ప్రగతి నివేదికలను సభలో తెలియజేసారు. లోఓల్టేజీ, ట్రాన్సఫార్మర్ల మార్పు వంటి విద్యుత్ సమస్యలపై పలు గ్రామాల సర్పంచులు సభలో తెలిపారు. వియ్యంపేట పిహెచ్సి పరిధిలో 104 సేవలపై తుమ్మికాపల్లి సర్పంచ్ విరోతి కొండలరావు అసంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే మందుల కొరతపై సభలో ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీడిఓ పి.రమణయ్య, వివిధ శాఖల అధికారులు, పలుగ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నారు.

## అమ్మ భాషతో ఆత్మ విశ్వాసం

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** జీవితంలో ఎదిగేందుకు ఆంగ్ల భాష దోహదపడినా అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం సాధ్యమని విజయనగరం ఫోర్ట్ క్యాంపస్‌లో గల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వదినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు శనివారం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మాతృభాషపై పట్టుసాధిస్తే మరి ఏ ఇతర భాషలన్నైనా సులువుగా నేర్చుకోవచ్చునని అన్నారు. సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు పుస్తకాలను, పతకాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో డిమ్స్ కంప్యూటర్స్ రాజు, సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి, సలహాదారు సుభద్రా దేవి, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కె ఎస్ ఎన్ మూర్తి, కె హరికృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సిబిఎం గర్ల్స్ హై స్కూల్ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఎమ్మెల్యే బేబీ నాయన స్పందించాలి

### సీపీఐ, ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

**విశాలాంధ్ర - బొబ్బిలి :** పట్టణంలో సిబిఎం బాలికొన్నత పాఠశాల స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుకై ఎమ్మెల్యే బేబీ నాయన ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్, విద్యా శాఖలో అధికారులుతో సమీక్ష నిర్వహించి పేద దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల.శ్రీనివాస్, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మం నాయుడు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న కోరారు శనివారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ సిబిఎం స్కూల్ స్థలము అక్రమ రిజిస్ట్రేషన్ పై గత కొంతకాలంగా సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ప్రజా సంఘాలు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యే బేబీ నాయన విలేకరుల సమావేశంలో సిబిఎం స్కూల్ స్థలము అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక కమిటీ వేసి ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకారం సిబిఎం స్కూల్ క్రయ విక్రయాలు. సిబిఎం స్కూల్ గుర్తింపు రెన్యూవల్ చేయాలని. స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ వెంటనే రద్దు చేయాలని స్కూల్ గుర్తింపురెన్యూవల్ చేయకపోవడం వలన పేద మధ్యతరగతి దళిత విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయ్యే పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో డిప్యూటీ డీఈవో. జిల్లా విద్యాశాఖ అధికారులు చెలగాటం ఆడటం అన్యాయమని అన్నారు.

## జి.టి.పేట గ్రామంలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**విశాలాంధ్ర - మెంటాడ :** ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెంటాడ మండలం జి.టి.పేట గ్రామంలో సర్పంచ్ చౌక్కాకు పైడిరాజు అధ్యక్షతన యం.పి.డి.ఓ ఎం.బానుమూర్తి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ... ఈ రాష్ట్రం మనకేమిచ్చిందని కాదు మనం ఈ రాష్ట్రానికి ఏమి ఇచ్చాము అని ప్రతి ఒక్కరూ ఆలోచించి, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకి ప్రతి విద్యార్థి పాటుపడాలని తెలిపారు. యం.పి.డి.ఓ. ఎ.బానుమూర్తి మాట్లాడుతూ మన పరిసరాలతో పాటు చుట్టూ ఉండే పరిసరాలను సామాజిక బాధ్యతతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలను సమాజంలోని ప్రజలందరికీ అందించాలని తెలిపారు. తర్వాత జి.టి.పేట గ్రామంలో విద్యార్థులతో కలిసి టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు చీపురు చేతబట్టి పరిసరాలను శుభ్రపరిచారు. తర్వాత జామ ,సపోటా తదితర మొక్కలను విద్యార్థులతో కలిసి నాటారు. యం.ఆర్.ఓ కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వ్యర్థ పదార్థాలను వివిధ షాపులు ఇళ్ల నుంచి సేకరించి రీసైకిలింగ్ కి ఇవ్వాల్సిందిగా విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన చేతి పంపును యం.పి.డి.ఓ ఎ.బానుమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి సిద్దల లక్ష్మీ యం.ఇ.ఓ బి2శివాజీ వర్మ ఇ.ఓ.పి.ఆర్.డి విమల కుమారి. డాక్టర్ జి.కల్పన ఏ.ఓ గోకుల్ కృష్ణ పంచాయతీ కార్యదర్శి యల్.ముత్యాలునాయుడు మాజీ వైస్ సర్పంచ్ చౌక్కాకు సన్యాసి నాయుడు చౌక్కాకు సత్యం సిరిపురం తిరుపతి అంగన్వాడి టీచర్లు ఆశావర్కర్లు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**విశాలాంధ్ర - చీపురుపల్లి :** ఆసుపత్రులలో ప్రమాదాలు సంభవించే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపైన చీపురుపల్లి అగ్నిమాపక శాఖ అధికారి డి .హేమ సుందర్ రావు ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చీపురుపల్లి పట్టణంలోని బాపూజీ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ప్రాంగణంలో అగ్ని ప్రమాదాల సంభవించే సమయంలో రోగలను ఏ విధంగా రక్షించాలి ఇటువంటి చర్యలు తీసుకోవాలి వంటి అంశాల పైన డెమో నిర్వహించి వివరించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించే సమయంలో రోగులను ఏ విధంగా సురక్షితంగా బయటకు తీసుకురావాలి, అలాగే పొగనిండిన గదులలో చిక్కుకున్న రోగులను ఏవిధంగా రక్షించాలని అనే అంశాలను వివరించారు. అలాగే సిబ్బందిని ఏ విధంగా సురక్షితంగా బయటకు రావాలి, అగ్నిని ప్రారంభ దశ లోనే ఏ విధంగా ఫైర్ టెక్టింగ్ యూజర్ తో ఆర్పి వేయాలి అనే విషయాలను కూలంకుషంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి డి, హేమ సుందర్ రావు స్టేషన్ సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**విశాలాంధ్ర - తెర్లాం :** మండలం లో నందబలగ గ్రామం లో నిర్వహించిన రైడ్ లో నందబలగ గ్రామానికి చెందిన బమ్మిడి నారాయణ రావు అక్రమంగా మద్యం తరలి స్తుండగా 25 బాటిల్స్‌తో పట్టుకోవడం జరిగింది అని, అతనును అరెస్టు చెయ్యడం జరిగింది అని ఎస్ఐ సాగర్ బాబు శనివారం విలేకర్ల తో తెలిపారు.

# సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

### ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు మరియు ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు ఏప్రిల్ 19న జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధికార్లును జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడ కుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సిసిటిఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీగారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని బిసిలను, రౌడీలను స్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కౌన్సిలింగ్ ప్రక్రియను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**విశాలాంధ్ర - చీపురుపల్లి :** ప్లాస్టిక్ ఎలక్ట్రికల్ వ్యర్థాలను నివారిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చీపురుపల్లి మండలం ప్రత్యేక అధికారి డిడిఓ హేమ సుందర్ రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద " స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీతో పాటు ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ప్రత్యేకించి ప్లాస్టిక్ కవర్లను ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నివారించాలని నినాదాలు చేశారు. ప్లాస్టిక్ కన్నా కాటన్ మిన్న అంటూ పలువురికి అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈరోజు కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ వ్యర్థములు బారినుంచి పర్యావరణం కాపాడుకోవటంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడం పైన ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి డెమో నిర్వహించి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం .రాజారావు, ఎంపీడీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి వై ఝాన్సీ రాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాలరావు, పంచాయతీ సూపర్వైజర్ ఎన్, రామ్మోహన్రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రన్ ఫర్ జీసస్ యేసు సజీవుడు

**విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ :** విజయనగరం జిల్లా లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎంతో విజయవంతముగా జరిగినదని నిర్వహకులు ఆల్ ఇండియా క్రిష్టియన్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్ డా. పి ప్రేమానందం తెలియ చేశారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సీనియర్ అడ్వైసర్ రెవ డి. డేనియల్ సుదర్శన్ ప్రార్థనతో ప్రారంభించిన రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమంను పెంటెకోస్టల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జండా వూపి కార్యక్రమం ప్రారంభించిరి.కార్యక్రమము శనివారం ఉదయం 7 గంటలకు ప్రారభమయిన రన్ ఫర్ జీసస్ ఎక్యుమినికల్ ర్యాలీ విజయనగరం పట్టణం మయూరి జంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ మీదుగా బాలాజీ జంక్షన్ వద్దకు చేరుకొని కోట సెంటర్ వరకు కొనసాగినది. ర్యాలీ లో క్రీస్తు భక్తులు కీర్తనలు పాడి యేసు శాంతి, సమాధానం అనుగ్రహించు వాడని జయోత్సహా ధ్వనులు చేసిరి. క్రీస్తు సర్వమానవుల పాపాల కొరకై తన రక్తము చిందించుట వలన ప్రజలందరికి శాంతి, సమాధానం, పాపక్షాపన కలుగుతుందని అయన మరణమును జయించిన దేవుడు అని ఆయన ద్వారానే ప్రజలకు నిత్య జీవం కలుగుతోందని రెవ. బి. ఇమ్మానుయేల్, రెవ. డి. ఎలీషా, రెవ.ఎస్. నికోడేమస్, రెవ. సి హెచ్ బలరాం పాల్, రెవ. కె. ఐజయ, తదితరులు వారి మాటలలో తెలియచేసారు. పాస్టర్స్ ఎస్. పాల్ రాజు, ఎం. జోసెఫ్, పి.పాల్, జి. స్టీఫెన్, జే.రత్న కుమార్, కె.రాజు, పి.రవి, కె. డేనియల్, ఎం.పీటర్ మార్టిన్ మరియు విజయనగరం పట్టణ క్రైస్తవులు భారీ సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్‌కే కన్వెన్షన్ హాల్‌ని ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్

**విశాలాంధ్ర - మెరకముడిదాం :** మండలంలో శనివారం గర్భాంలో ఇటీవల నూతనంగా నిర్మింపబడిన ఎస్కే కన్వెన్షన్ హాల్ ను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాల రావుకు చెందిన ఈ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఆయనతోపాటు మాజీ పార్లమెంటు సభ్యులు బొత్స ఝాన్సీ లక్ష్మి, చీపురుపల్లి సర్పంచ్ ప్రతినిధి బెల్లాన శ్రీదేవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు, గుర్ల మండల ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారు నాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి రమణ రాజు , బూర్లె.నరేష్ కుమార్, బైరిపురం ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి , కె ఎస్ ఆర్ కే ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**విశాలాంధ్ర - మెంటాడ :** మండలం జయతి గ్రామములో శనివారం ఉదయం మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు శ్రీ అన్నపూర్ణ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. గ్రామంలో వేసవి కాలం మంచి నీరు ప్రజలు కు త్రాగడానికి అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రారంభించడం జరిగింది అని అన్నారు. వేసవి కాలంలో మండుతున్న ఎండలు తీవ్రంగా ఉండుము వలస దూరప్రాంతాలు వెళ్లి త్రాగడానికి నీరు తీసుకుని రాకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా మన జయితి గ్రామంలో శ్రీ అన్నపూర్ణ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా బాగుంది అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యాజమాన్యం చాపాన నారాయణ రావు, మాజీ ఎం పి టి సి మణి పూరిరామచంద్రుడు, సతివాడ నారాయణరావు మాజీ సర్పంచ్ మీసాల అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జామిలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు

**విశాలాంధ్ర - జామి :** మండలంలో అన్ని పంచాయతీలు, మండల కేంద్రంలోనూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యా లయంలో ఎంపిడివో నీలం అప్పల నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జామి మేజర్ పంచాయతీలో సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అన్నంరాజుపేటలో ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా కార్యదర్శి జగదీష్ నిర్వహించారు. గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో ఈశనివారం ఎలక్రానిక్ వ్యర్థాలను సేకరించి పారిశుద్య సిబ్బందికి అప్పగించారు. పలు పంచాయతీలలో ఉపాధి హామీ పనుల వద్దకు కార్యదర్శులు వెళ్ళి వారికి స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర లక్ష్యాన్ని వివరించారు.

## చట్టవిరుద్ధంగా జిందాల్ లే ఆఫ్ ..

### పరిశ్రమను తెరిచి కార్మికులకు పనులుకల్పించాలి

### లేకుంటే వేతనాలు చెల్లించాల్సిందే డీసిఎల్ చర్చల్లో స్పష్టం

**విశాలాంధ్ర - కొత్తవలస :** కొత్తవలస మండలంలోని అప్పన్నపాలెం వద్దనున్న జిందాల్ పరిశ్రమను యాజమాన్యం ప్రభుత్వానికి అధికారికంగా ఏవిధమైన ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్థాంతరంగా లేఆఫ్ ప్రకటించడం చట్టవిరుద్ధమని, పరిశ్రమను తక్షణమే తెరిచి కార్మికులందరికీ పనులు కల్పించాలని...లేకుంటే పరిశ్రమ మూసి ఉన్నప్పటికీ తెరిచేవరకూ కార్మికులకు పూర్తీ వేతనాలు చెల్లించాల్సిందేనని శనివారం విజయనగరం జిల్లా కేంద్రంలోని డిసిఎల్ కార్యాలయంలో ఏసిఎల్ శ్రీనివాసరావు అధ్వర్యంలో కార్మిక సంఘాల ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులతో నిర్వహించిన చర్చల్లో స్పష్టం చేసారు. పరిశ్రమ నిర్వహణకు గానూ ముడిసరుకుల దిగుమతి, రవాణా, విధ్యుత్ చార్జీల భారం, యాజమాన్యం పడుతున్న ఇబ్బందులు తదితర అంశాలను ముందుగా ప్రభుత్వానికి తెలియ జేయకపోవడాన్ని తప్పుబట్టారు. యాజమాన్యం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంట పలువురిలో వ్యక్తమౌతుంది. యాజమాన్యం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని కార్మికులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ చర్చల్లో జిందాల్ పరిశ్రమ డిజిఎం(హెచ్ఆర్) గోపాలకృష్ణ, డిజిఎం (కమర్షియల్) అరుణ్ కుమార్ అగర్వాల్, సిఐటియు నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, నమ్మి చినబాబు, పి.ఈశ్వరరావు, టిఎన్టియుసి నాయకులు పిల్లా అప్పలరాజు, సలాది భీమయ్య, వైఎస్సార్టియు నాయకులు లాగుడు వామాలు తదితరులు పాల్గొన్నారు.

## వసాది గ్రామములో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**విశాలాంధ్ర - గంట్యాడ :** ప్రతినెల మూడవ శనివారం నాడు జరుగు కార్యక్రమంలో వస్తాది గ్రామంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు మరియు కూటమి ప్రభుత్వానికి చెందిన కార్యకర్తలు ప్రజలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు మరియు ప్రధాన రహదారిలో మానవహార ప్రదర్శన జరిపి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమ సందర్భంగా గ్రామంలో సేకరించిన వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను ఒక డబ్బాలో వేయించారు కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్మీ రమణమూర్తి తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి ఏవో శ్యామ్ కుమార్ జే ఈ నాని బాబు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు రాష్ట్ర వెలమకుల అభివృద్ధి సంగం డైరెక్టర్ అల్లు విజయకుమార్ మాజీ వైస్ ఎంపీపీ రంది రాము నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.